# ఘనంగా దసరా వేడుకలు

- జనసందోహం మధ్య రావణవధ కార్యక్రమం
- జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు
- పోలీస్‌స్టేషన్లలో ఆయుధ పూజ
- పాలపిట్టను చూసిన ప్రజలు


నర్సంపేటరూరల్: మహేశ్వరంలో జమ్మిపూజలో పాల్గొన్న పెద్ది


నర్సంపేటలో దహనమవుతున్న రావణుడి ప్రతిమ

నర్సంపేట/నర్సంపేటరూరల్/నల్లబెల్లి/దుగ్గొండి/చెన్నారావుపేట/ఖానాపురం/నెక్కొండ, అక్టోబర్ 24: నియోజకవర్గవ్యాప్తంగా దసరా వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబురాలు అంబురాన్నంటాయి. ముందుగా జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాలపిట్టను చూశారు. పోలీస్‌స్టేషన్లలో ఆయుధ పూజ నిర్వహించారు. రాత్రి రావణవధ కార్యక్రమాన్ని జనసందోహం మధ్య కనులపండువగా నిర్వహించారు. నర్సంపేటలోని అంగడి ప్రాంతంలో రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జమ్మిపూజ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, కౌన్సిలర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, శింగిరికొండ మాధవశంకర్, చకిలం కృష్ణమూర్తి, దొడ్డ రవీందర్ పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని 27 గ్రామాల్లో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేదపండితుల సమక్షంలో జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రయ్యపల్లిలో సర్పంచ్ బరిగెల లావణ్య, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, ముత్తోజిపేట బీసీకాలనీలో సర్పంచ్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ గంగాడి సాంబరెడ్డి, లక్నేపల్లిలో సర్పంచ్ గొడిశాల రాంబాబు, ఎంపీటీసీ ఉల్లేరావు రజిత, గురిజాలలో సర్పంచ్ గొడిశాల మమత-సదానందం, ఎంపీటీసీ బండారి శ్రీలత-రమేశ్, భోజ్యానాయక్‌తండా, దాసరిపల్లి, కమ్మపల్లి, ఇటుకాలపల్లి, రాజుపేట, రాజపల్లి, మహేశ్వరంలో ప్రజాప్రతినిధులు, కులపెద్దల ఆధ్వర్యంలో జమ్మి పూజ న్విహించారు. మాదన్నపేటలో రావణవధను సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి, లక్నేపల్లిలో సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్ నిర్వహించారు. అలాగే, మహేశ్వరంలో జమ్మి పూజలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, నాయకులు మోతె పద్మనాభరెడ్డి, గుంటి కిషన్, చేరాల గోవర్ధన్, పిన్నింటి దేవేందర్‌రెడ్డి, మల్లయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బాధ్యులు సింగిరికొండ మాధవశంకర్, ఈ కోటేశ్వర్, శ్రీరాముల ఈశ్వరయ్య, సింగిరికొండ రవీందర్, భూపాల్‌రావు, వంగేటి గోవర్ధన్ పాల్గొన్నారు. నల్లబెల్లిలో నిర్వహించిన దసరా వేడుకల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పాల్గొన్నారు. వారి వెంట సర్పంచ్ నానెబోయిన రాజారాం, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు. ఎస్సై నైనాల నగేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. దుగ్గొండి మండలవ్యాప్తంగా దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ కూడళ్లలో రావణ ప్రతిమను తయారు చేసి నిప్పంటించి సంబురాలు చేసుకున్నారు. దుగ్గొండి రూరల్ సీఐ పుల్యాల కిషన్, ఎస్సై పరమేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. కార్యక్రమాల్లో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, దుగ్గొండి వైస్ ఎంపీపీ పల్లాటి జైపాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. చెన్నారావుపేటలో సర్పంచ్ కుండె మల్లయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తులు ఆయుధ పూజ నిర్వహించారు. జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, కుల పెద్దలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఖానాపురంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తులు ఆయుధ పూజ చేశారు. అనంతరం మండలకేంద్రంలో రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు. అంతేకాకుండా నెక్కొండ మండలంలో దసరా ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. నెక్కొండలో బొడ్రాయి వద్ద వేడుకలు చేపట్టగా, సీఐ హథీరామ్, ఎస్సై జానీపాషా ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.


నర్సంపేట రూరల్: చంద్రయ్యపల్లిలో దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు


నెక్కొండ: రామలింగేశ్వరస్వామి ఆలయంలో శమీపూజలో పాల్గొన్న భక్తులు


నల్లబెల్లిలో రావణవధ కార్యక్రమానికి హాజరైన ప్రజలు


చెన్నారావుపేట: దసరా వేడుకల్లో పాల్గొన్న ముదిరాజ్‌లు


ఖానాపురం: ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ప్రకాష్‌రావు

# బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి

- అర్హులకు సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 24: బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలో కనీవినీఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని నర్సంపేట ఎమ్మెలే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ.. మళ్లీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న పనుల హామీలతో కూడిన కరపత్రాలను మంగళవారం పెద్ది ఆవిష్కరించారు. నర్సంపేట నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా 11,500 మందికి రూ. 100 కోట్లు, ఆసరా పింఛన్ల ద్వారా 42,554 మందికి నెల నెలా రూ. 9.80 కోట్లు, 5 వేల మందికి పైగా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ. 22 కోట్లు, 7,457 మందికి కేసీఆర్ కిట్లు, నాలుగు వేల మందికి కుట్టుమిషన్లు, మూడు వేల మందికి గృహలక్ష్మి పథకంలో ప్రొసీడింగ్స్ అందించినట్లు పెద్ది వివరించారు. 1200 మందికి దళితబంధు ద్వారా రూ. 120 కోట్లు, మరో 350 మందికి స్పెషల్ కోటా కింద యూనిట్లు మంజూరైనట్లు వెల్లడించారు. 1200 మందికి బీసీబంధు ద్వారా రూ. 12 కోట్లు, 250 మంది మైనార్టీలకు మైనార్టీ బంధు కింద రూ. 2.50 కోట్లు మంజూరు చేశామన్నారు. 3271 మంది రైతులకు 7333 ఎకరాలకు పోడు పట్టాలు అందించామన్నారు. 1635 మంది దళితులకు 4540 పాడి గేదెలు, 7200 మంది గొల్లకురుమలకు 70 శాతం సబ్సిడీతో గొర్రెలు పంపిణీ చేశామన్నారు. ముదిరాజ్‌లకు వందశాతం సబ్సిడీపై చేప పిల్లల పంపిణీతోపాటు టూవీలర్లు, ఫోర్ వీలర్ వాహనాలను అందించినట్లు వివరించారు. రూ. 100 కోట్ల సబ్సిడీతో రైతులకు ట్రాక్టరు, వ్యవసాయ ఆధునిక పరికరాలను అందించినట్లు తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు రూ. 56 కోట్లు అందించామన్నారు. దీంతోపాటు అనేక సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందించినట్లు పెద్ది స్పష్టం చేశారు. అలాగే, ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలతో మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, మనోహర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ మొగిలి, శ్రీనివాస్, స్వామిగౌడ్ పాల్గొన్నారు.

# 'పెద్ది' గెలుపే లక్ష్యంగా పని చేయాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 24: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ యూత్ విభాగం మండల అధ్యక్షుడు కంది కృష్ణచైతన్యరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఎస్సీకాలనీ యువకులతో మంగళవారం ఆయన సమీక్షించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ గ్రామ అధ్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

దుగ్గొండి: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించి పెద్ది గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని పార్టీ నర్సంపేట డివిజన్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ సూచించారు. మండలంలోని బొబ్బరోనిపల్లి, బిక్కాజిపల్లిలో యూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. నర్సంపేట నియోజకవర్గంలో 60 ఏళ్లలో కాంగ్రెస్ చేయని అభివృద్ధిని కేవలం ఐదేళ్లలోనే చేసిన ఘనత పెద్ది సుదర్శన్‌రెడ్డికే దక్కిందన్నారు. సమావేశంలో సర్పంచ్ సింగనబోయిన భాగ్యలక్ష్మీ లింగన్న, శంకేసి శోభా కమలాకర్, నాయకులు పాల్గొన్నారు.


చెన్నారావుపేట: మాట్లాడుతున్న కృష్ణచైతన్యరెడ్డి